ఐక్యతతో విజయాన్ని అందుకుందాం


వైఎస్సార్‌సీపీ నేతలంతా ఒక్కటేనంటూ చేతులెత్తి ఐక్యత ప్రదర్శిస్తున్న దృశ్యం

కంచిలి: అందరం ఐక్యంగా ఉంటూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం కోసం పని చేద్దామని నాయకులు పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం అసెంబ్లీ అభ్యర్థి పిరియా విజయ, శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపిద్దామన్నారు. నియోజకవర్గ కేంద్రం ఇచ్ఛాపురం రోటరీ సమావేశ మందిరంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా (లల్లా), ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చింతాడ రవికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్లు నర్తు నరేంద్రయాదవ్, దేవరాజ్‌సాహు, గుమ్మిడి రామదాసు, కార్పొరేషన్ చైర్మన్లు సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఉప్పాడ నారాయణమ్మ, ఇప్పిలి లోలాక్షి, తడక యశోద, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్‌రెడ్డి, నిమ్మన దాసు, కడియాల పద్మ ప్రకాశ్, వైస్ ఎంపీపీలు, ఏఎంసీ చైర్మన్ బాబూరావు, ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొని మాట్లాడారు.

'అచ్చెన్నను ఓడించడమే లక్ష్యం'

కోటబొమ్మాళి: మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీ చేస్తున్న కింజరాపు అచ్చెన్నాయుడును ఓడించడమే తన లక్ష్యమని వైఎస్సార్ సీపీ టెక్కలి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో ఎన్నికల ప్రచార రథాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, స్థానిక సర్పంచ్ గురువెల్లి కేశవరావు పాల్గొన్నారు.

పోలవరంలో ఫ్లాగ్ మార్చ్


ఫ్లాగ్ మార్చ్‌లో కేంద్ర బలగాలు

టెక్కలి రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలవరం గ్రామంలో టెక్కలి ఎస్సై లక్ష్మి ఆధ్వర్యంలో కేంద్ర రక్షణ బలగాలు మంగళవారం ఫ్లాగ్ మార్చ్ చేశాయి. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని పోలీసులు కోరారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ఇచ్ఛాపురం: ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొనేలా చూడాలని ఎన్నికల అధికారి సుదర్శన్‌దొర బీఎల్‌వోలకు సూచించారు. పట్టణంలోని వైఎస్సార్ కల్యాణ మండపం ఆవరణలో ఇచ్ఛాపురం, కవిటి మండలాలకు చెందిన బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. తహసీల్దార్ ఎం.బి.అప్పారావు, ఎన్నికల డీటీ శ్రీహరి ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి


ఇచ్ఛాపురం: స్వేచ్ఛావతి అమ్మవారికి పూజలు చేస్తున్న పేరాడ తిలక్, పిరియా విజయ

ఇచ్ఛాపురం: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు చేకూరిన లబ్ధిని చూసి మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు కోరారు. ఇచ్ఛాపురం పట్టణంలో నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లు నియోజకవర్గ పరిశీలకులు చింతాడ రవి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తొలుత గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వేచ్ఛావతి నగర్, గిలాయి వీధిలో ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్‌కుమార్ అగ్రర్వాలా, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్, నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యులు ఉప్పాడ నారాయణమ్మ, తడక యశోద, ఇప్పిలి లోలాక్షి తదితరులు పాల్గొన్నారు.

మందస: మండలంలోని ఉద్దాన గ్రామాలైన దుమ్ముమ్మవాళ్లూరు, పందిరిఊరు, గెడ్డవూరు, పితాళి, మొగిలిపాడు తదితర గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఎంపీటీసీ సభ్యుడు తెప్పల ఉమాపతి, పార్టీ మండల అధ్యక్షుడు పందిరి లక్ష్మీనారాయణ, డాక్టర్ వైఎస్సార్‌హెచ్‌యూ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మణ్, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాౖర ఢిల్లేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న హరికృష్ణ ఉన్నారు.

పలాస: పలాస మండలం రెంటికోట గ్రామంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, జేఏసీ కన్వీనరు దువ్వాడ రవి, ఎంపీటీసీ సభ్యుడు బమ్మిడి దుర్యోధనరావు, కొర్ల సంతోష్, చింతాడ మాధవరావు, స్థానిక సర్పంచ్ శాసనపురి తిరుమలరావు ప్రచారం చేశారు.

కోటబొమ్మాళి: పట్టుపురం పంచాయితీలోని పట్టుపురం,ఎండపేట,కొండపేట గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు ఎన్నికల ప్రచారం చేసిన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వజ్రపుకొత్తూరు రూరల్: బాతుపురంలో పార్టీ నాయకుడు బత్తిని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రచారం చేసి మంత్రి సీదిరి అప్పలరాజును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ బత్తిని సృజన, పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు ఉన్నారు.

వజ్రపుకొత్తూరు: సుంకర జగన్నాథపురంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్‌తో పాటు పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 9, 11వ వార్డుల పరిధిలో మున్సిపల్ విప్ దుర్గాశంకర్ పండా, నాయకులు గుజ్జు జోగారావు, బోర కృష్ణారావు, పోతనపల్లి హరి ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీలో 20 కుటుంబాలు చేరిక


కండువాలు వేసి ఆహ్వానిస్తున్న పేరాడ తిలక్, పిరియా విజయ

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి గిలాయి వీధిలోని టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆరో వార్డు కౌన్సిలర్ పరపటి మంజులతా ఆధ్వర్యంలో పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పేరాడ తిలక్, పిరియా విజయలు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రజలకు చేసిన మంచిని చూసి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిశీలకులు చింతాడ రవికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, పరపటి కోటిరెడ్డి ఉన్నారు.

ముగిసిన పెరుమాళ్ డోలోత్సవాలు

కవిటి: బెజ్జిపుట్టుగ గ్రామంలోని శ్రీదేవీ, భూదేవీ సమేత పెరుమాళ్‌స్వామి డోలోత్సవాలు మంగళవారం వేకువజామున కామ దహనోత్సవం, వసంతోత్సవం, డోలోరోహణంతో ముగిశాయి. 14 రోజులపాటు సాగిన ఉత్సవాల్లో చివరి రోజున కాముని దహనం అనంతరం ఉభయదేవేరులతో కలిసి దేవదేవుని తిరువీధి ఉత్సవం నివ్వాలిపాటలతో కమనీయంగా నిర్వహించారు. ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా శ్రీదేవీ, భూదేవీసమేత చక్రధర పెరుమాళ్‌పస్వామికి ఆభరణాలంకార సేవ నిర్వహించారు. స్వామిని ఉయ్యాలలో వేసి డోలోరోహణాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ ఏడాది పండిన పనస, మామిడి పండ్లతో ప్రసాద నివేదన చేశారు. అనంతరం పరస్పరం స్వామిపాదాలపై పూజించిన కుంకుమాక్షితల్ని భక్తులకు అందించారు.